


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 24 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 18




## మేడారంలో అమ్మవార్లకు ఎత్తు బంగారం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

తాడ్వాయి సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో వనదేవతలైన సమ్మక్క సారలమ్మ గద్దెలను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవార్లను దర్శించు కున్నారు. ముందుగా ఆయనకు గిరిజన సాంప్రదాయం ప్రకారం

మిగతా 2లో..



# మేడారానికి మహార్దశ..!

- సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలు సంకల్ప బలంతోనే ప్రజా పాలన
- ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్ని కోట్లు అయినా వెచ్చిస్తాం
- ఆదివాసుల భాగస్వామ్యం తోనే మేడారం అభివృద్ధి
- ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు
- ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది
- పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు
- వంద రోజులలో గద్దెలు ప్రాంగణము పునరుద్ధరణ పనులు పూర్తి
- రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్...

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు రాష్ట్ర

మిగతా 8లో..

## సీఎంకు పట్టు వస్త్రాలు, బంగారం సమర్పించిన పూజారులు



2 లో

## జీవితం ధన్యమైంది

తల్లుల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చాం


ఆలయ అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదు

రాష్ట్ర మంత్రి సీతక్క

తాడ్వాయి సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య : వనదేవతల గద్దెల నిర్మాణం ఆలయ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయినందుకు నా జీవితం ధన్యమైంది మంత్రి సీతక్క భావోద్వేగంతో అన్నారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి మేడారం ఆలయ పునర్నిర్మాణం పనులను ప్రారంభించారు. కారక్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సమ్మక్క తల్లుల ఆశీ ర్వాదం వల్లే ఇంతటి దాన్ని అయ్యానని చెప్పుకొచ్చారు. తల్లులు బాగుంటే ప్రజలందరూ బాగుంటారని అందుకే ఆలయాన్ని శాశ్వతంగా నిర్మించాలనే ఆశయంతో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

### అన్నపూర్ణేశ్వరి మాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు



2 లో

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

విద్య, వైద్య రంగానికి పెద్దపీట

సంక్షేమ శాఖ సిబ్బందికి పెండింగ్ వేతనాలు రెండు రోజుల్లో జమ చేస్తాం

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

5 లో




### ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదు

సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్






## సీఎంకు పట్టు వస్త్రాలు, బంగారం సమర్పించిన పూజారులు

తాడ్వాయి సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు రాష్ట్రం నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. మంగళవారం గద్దెల పునర్నిర్మాణం ,అభివృద్ధి పనులకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు ఆధ్వ ర్యంలో పట్టు వస్త్రాలు అమ్మవారి బంగారం అందించి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పం చాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,గిరిజన శాఖ మంత్రి లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్ ,కడియం కావ్య, మాజీ మంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు,నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు,పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితం ధన్యమైంది

మొదటి పేజీ తరువాయి..

ఆలయ ప్రాంగణాన్ని శాశ్వతంగా నిర్మించేందుకు పూనుకున్నారని సీతక్క తెలిపారు.ఆలయ అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని ఎంత ఖర్చు అయినా సరే ఫరవాలేదు అని సీఎం హామీ ఇచ్చారని సీతక్క తెలిపారు. ఆదివాసీల సాంప్రదాయాల మేరకే గద్దెల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు జరుగుతాయని సీతక్క తెలిపారు. ములుగు నియోజకవర్గ ప్రజల తరపున ఆదివాసీల తరపున  మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు ,పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటలో ఎన్నికలకు సుప్రీం కోర్టు స్టే

### 23 గ్రామాలు షెడ్యూల్ ట్రైబ్ గా పరిగనించ వద్దు అంటూ ఉత్తర్వులు




మంగపేట, సెప్టెంబర్ 23, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీం కోర్టు మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని 23 గ్రామాలు గిరిజన గ్రామాలుగా పరిగనించాలని హై కోర్టు ఇచ్చిన తీర్పుని సవాల్ చేస్తూ మండలానికి చెందిన చింత పరమాత్మ, పూజారి సమ్మయ్యలు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కేసు విచారణ జరిపిన జస్టిస్ మహేశ్వరి ధర్మాసనం,  మంగపేట మండలంలోని 23 గ్రామాలను షెడ్యూల్ ట్రైబ్ గ్రామాలుగా పరిగణించ వద్దు అంటూ మద్యంత ఉత్తర్వులు ఇచ్చింది.  నిజాం ఆర్డర్ ఆధారంగా ట్రైబల్ గ్రామాలుగా పరిగణించాలని ఆర్డర్ ఇచ్చిన హైకోర్టు తీర్పులో మండలంలోని నాన్ ట్రైబ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 1950లో ప్రెసిడెంట్ ఇచ్చిన ఆర్డర్లో మంగపేటలోని 23 గ్రామాలు లేవని సీనియర్ అడ్వకేట్ విష్ణువర్ధన్ రెడ్డి వాదనలు వినిపించారు కోర్టు తీర్పుపై గిరిజనేతరుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మేడారంలో అమ్మవార్లకు ఎత్తు బంగారం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..

పూజారులు డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మేడారం అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో మేడారం చేరుకున్నారు.సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, రావడంతో వారికీ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, వడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ స్వాగతం పలికారు. అనంతరం 12:40 గంట





లకు గిరిజన పూజారులు గిరిజన సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ముఖ్యమంత్రి, మంత్రులు గద్దెల ప్రాంతానికి తీసుకు పోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమ్మవార్లకు పసుపు,కుంకుమ, చిరే సారా సమర్పించారు. దీంతో పాటు తన నిలువెత్తు బంగారం (68) అమ్మ






వార్లకు సమర్పించారు. ఈ సందర్భంగా పూజారులతో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా చేపట్ట వలసిన పనుల పై గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ విషయం పై చర్చించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండ సురేఖ,అడ్లూరి  లక్ష్మణ్ కుమార్,మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,  ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి,కెఆర్ నాగరాజు,రేవూరి ప్రకాష్ రెడ్డి, భూక్య మురళి నాయక్, అనంతరం మంత్రి సీతక్క మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమ్మవార్ల ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందించి శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో  మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, పూజారులు , దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి మాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి.  ఉదయం నాలుగు గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా  అలంకరించారు. అమ్మవారికి ఉదయం బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు నిర్వహించారు. ఉదయం మకర వాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు.  నవదుర్గా క్రమంలోని బ్రహ్మచారిణి దుర్గా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు  సాధకుల దృష్టిని శరీరంలోని స్వాదిస్టాన చక్రంమీద కేంద్రీకరింపజేసి  సాధకుడిని విష్ణుమూర్తి యొక్క అనుగ్రహానికి పాత్రులను చేసి అధికారం, జ్ఞానం రెండింటిని ప్రసాదిస్తుంది.  దేవజా దుర్గా  ఈమె సమస్త దేవతా కోప సంభూత, సాధకుడిని బాధిస్తున్న అసూరీ శక్తులను దునిమి పారేస్తుంది. మకర వాహనం మీద



అమ్మవారిని గంగాభవానిగాను, చంద్రప్రభ వాహనం మీద అమ్మవారిని రాజరాజేశ్వరిగాను అలంకరించారు.  మకర వాహనం మీద గంగాభవానిగా అమ్మవారిని దర్శించడం వల్ల జలగండాలు దూరమవుతాయని, చంద్రప్రభ వాహనం మీద రాజరాజేశ్వరిగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడు చంచలత్వాన్నివీడి మనస్సు స్థిరమై సాధనలో నిమగ్నమవుతాడని ఆలయఅర్చకులు తెలిపారు.





# ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడం దురదృష్టకరం

**పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తే మాజీ సర్పంచులను అరెస్టు చేయడం హేయమైన చర్య**

**పోలీసులు బిఆర్ఎస్ నాయకులను, మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్మ రమేష్ రెడ్డి**



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దలు ప్రాంగణం పునరుద్ధరణ పనులు పర్యవేక్షించేందుకు, తల్లుల దర్శనం చేసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం వస్తున్న సందర్భంగా గ్రామ పంచాయతీల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేయడంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ మంత్రులను కలిసినా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రికి నిధులు చెల్లించాలని వినతి పత్రం ఇచ్చినా ఇప్పటివరకు గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, మాజీ సర్పంచులు మనోవేదనకు గురవుతున్నారని, అప్పులు పెరిగిపోతున్నాయని వారు నిరసన తెలియజేస్తే వాళ్లని అరెస్టులు చేయడం బాధాకరమైన విషయమని తెలిపారు. సమ్మక్క సారలమ్మ తల్లులు పాలించిన జిల్లాకు ఉద్యమాలు కొత్తవి కావని, తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని తరిమి కొట్టిన రాయిని గూడెం సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టే రోజులు వస్తాయని రమేష్ రెడ్డి హెచ్చరించారు. అరెస్ట్ అయిన టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, మాజీ సర్పంచులకు మద్దతుగా పోలీస్ స్టేషన్ వెళ్లి వారి మద్దతుగా నిరసన తెలిపారు.

పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మా జీ సర్పంచ్ భూక్య పవన్ కుమార్, దాసరి రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ సర్పంచ్ మోరే రాజన్న, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మ య్య, కవ్వంపల్లి బాబు, మేకల సంజీవ్, ఈ కార్యక్రమంలో ములుగు మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, దొడ్డ వెంకట రెడ్డి, వాంకుడోత్ రాందాస్, బాలు, గొర్రె రఘుపతి, నునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాత



రాయపర్తి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో దుర్గ మాత ఉత్సవాలను దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు ఘనంగా అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులతో ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళవారం రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో దుర్గ మాత భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు మండల కేంద్రంలోని రామాలయం ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ సస్యశ్యామలంగా పాడిపంటలతో తులతూగుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నట్లు ఆయన తెలిపారు వారి వెంట విగ్రహ దాత కొండపల్లి శశికుమార్ పూర్తి కళ్యాణ్ కొండపల్లి సందీప్ మచ్చ సచిన్ తదితరులు పాల్గొన్నారు.



## వంచనగిరిలో వైద్య శిబిరం ఏర్పాటు

గీసుగొండ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి గ్రామంలో పీహెచ్సీ వైద్యులు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఔవైద్యాధికారి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వూజ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్కు పంపించారు.ఈ సందర్భంగా డా.అరుణ్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో 102 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారని,ఉచితంగా మందులు అందచేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని,శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల్,సదానందం,హెల్త్ అసిస్టెంట్ రఘు ప్రసాద్, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ పరిధి మోడల్ కాలనీలో పులి లక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ మంగళవారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఇదే విధంగా రాజనారాయణ తనకు తోచిన విధంగా మున్సిపాలిటీ పరిధిలో మృతి చెందిన వారి కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమంలో పులి రాజు, పులి శీను, పులి వినయ్, గట్టు కరుణాకర్, చట్ల రామ్ కన్నా, ఇల్లందుల రాజు, గట్టు చిరంజీవి, ఉమ్మగోని స్వామి , రాజిరెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## సిరంగి సౌందరయ్యకు ఘన నివాళులు



గీసుగొండ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సిరంగి సౌందరయ్య అని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు. మంగళవారం16వ డివిజన్ బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో బీజేవైఎం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కైరికే రవి కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,బిల్లా రమేష్,16వ డివిజన్ అధ్యక్షులు జాలిగపు ప్రసన్న రాంప్రసాద్,15వ డివిజన్ అధ్యక్షులు ల్యాద ప్రభాకర్,డివిజన్ ప్రధాన కార్యదర్శి లు,జిల్లా సీనియర్ నాయకులు,భూత్ అధ్యక్షులు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు హర్షనీయం ప్రదాని మోడీ కి పాలాభిషేకం



మల్హార్, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : జీఎస్టీ పన్నుల తగ్గింపు నిర్ణయం హర్షనీయం అని పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగిస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ, నియోజకవర్గ ఇంచార్జీ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కొయ్యూర్ ప్రదాన సెంటర్ లో బిజెపి శ్రేణులతో కలిసి ప్రదానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో కనీస పారిశుధ్య పనులు, విద్యుత్ దీపాలు వెలిగించాలనే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కారు చీకట్లో ఆడ బిడ్డలు బతుకమ్మ ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. అధికారాన్ని అనుభవించిన స్థానిక నాయకులకైనా కనీసం ఈ దుస్థితి కనపడడం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాధరీ సమ్మయ్య? మహేందర్, ఆజ్మీర అక్కిరాం నాయక్, సతీష్ రెడ్డి, రాయమల్లు, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నేతకు జనం నీరాజనాలు...!

### పూజారులతో సమావేశం

### అలుపులేని సి ఎం ప్రసంగానికి జనం చప్పట్లు..!

తాడ్వాయి సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ : ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర ఈజాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. కనుక అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జనం మెచ్చిన నేత అయిన సి ఎం రేవంత్ రెడ్డికి మహిళలు, యువకులు,పలుగ్రామాల ప్రజలు నీరాజనాలు పలికారు. మేడారాన్ని మంగళవారం సి ఎం వస్తున్నారని తెలవడంతొ జిల్లాలోని పలుగ్రామాల నుంచి ఊహించని విధంగా తరలివచ్చారు. ములుగుజిల్లాలోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రజలు ఇసుకవేస్తె రాలనివిధంగా తరలివచ్చారు.ఈజిల్లానుంచియె కాకుండా పరకాల నుంచి కూడా వాహనాలలో వచ్చారు.ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సుల్లో మేడారానికి చేరుకున్నారు.జాతర ప్రాంగణంలోని చిలకలగుట్టరోడ్డు, ఐ టి డి ఏ క్యాంపుకార్యాలయం దారి మేడారం ఊరిలోకి వెల్లెరోడ్డు మహిళలతొ కిటకిటలాడింది. పోలీసులు భద్రతాచర్యలు చేపట్టారు. సి ఎం గద్దెల ప్రాంగణం లొ నిర్వహించిన సమావేశం పూర్తయె దాక ఓపికతొ కూర్చున్నారు.

### పూజారులతొ ప్రత్యేక సమా వేశం!!

మేడారంలోని గద్దెల వెనుకవైపున ఎండొమెంట్ అధికారులు ఏర్పాటు





చేసినగూడారంలొ సి ఎం,మంత్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు .దీనిలొ పూజారులు అభిప్రాయాలను అడిగితెల్సుకు న్నారు. గతంలొ ఎన్నో విధాలుగా ప్రభుత్వాల దృష్టికి అభివృద్దిని తీసుకొచ్చామన్నారు.పూజారుల సంఘం అద్యక్షుడు జగ్గారావు పలు అంశాలను వెల్లడించారు. కాని గతపాల కులు పట్టించుకోలేదు. ఇప్పుడుమీరైన పట్టించుకోవాలన్నారు.మీ అభిప్రా యలకు అనుగునంగా పనులు చేస్తారని సి ఎం రేవంత్ రెడ్డి ఓప్పుకోవడంతో పూజారులు సంతోషం వ్యక్తంచేశారు. మంత్రులుకూడ సంతోషం వ్యక్తంచేయడం ఎంతొ ఆహల్లాదంగా ఆప్రాంగణం మారింది.

### సిఎంతో పాటు మంత్రులకు పూజారు లు సన్మానం.!!

మేడారంలొ జరిగిన సి ఎం రేవంత్ రెడ్డి సమావేశంలొ పూజారులు సన్మానకా ర్యక్రమాన్ని నిర్వహించారు. సి ఎం తోపాటు మంత్రులు ,ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రత్యేక సలహదారు వేంనరేందర్ రెడ్డి, పొంగులేటి, కొండాసురేఖ, సీతక్క, భద్రాచలం ఎమ్యెల్యె పాయం, పూజారులు శాలువాలతొ సన్మానిం చారు. మన దేవతల ప్రసాదాలను, సమర్పించారు.పూజారులు జగ్గారావు, చందపాల్ రావు, మునెందర్ ,కొక్కెరకృష్ణ,కొక్కర రమేష్,వసంతరావు, స్వామి,అరుణ్ కుమార్, గోవర్ధన్ ,కాకవెంకటేశ్వర్లు,కాకసారయ్య తదితరులు పాల్గొన్నారు.



---

### సీఎం పర్యటన విజయవంతంతో..

## కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల గద్దెలు ప్రాంగణం పునర్నిర్మాణం కోసం మేడారం చేరుకున్న ముఖ్యమంత్రి పర్యటన పూర్తిస్థాయిలో విజయవంతం కావడంతో కాంగ్రెస్ నేతలు ఊపిరిపించుకున్నారు ఒకప్పుడు నక్సల్స్ కు ఆయూపట్టున్న ప్రాంతంలో ములుగు జిల్లా ఒకటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ఖరారు అయినప్పటినుండి మేడారం పూర్తిగా నిగవర్గాల చేతుల్లోకి వెళ్లిపో యింది. మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అత్యంత ప్రతి ష్టాత్మకంగా తీసుకున్నారు మేడారం చరిత్రను వెయ్యేలపాటి భవిష్యత్ తరాల కు అందించాలని రేయింబగళ్లు కష్టపడ్డారు ఈ క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారు. ఓవైపు అధికారులపై నిరంతర సమీక్షలు జరుగుతూనే మరోవైపు పార్టీ శ్రేణులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు విజయవంతం చేసేందుకు మంత్రి సీతక్క శ్రమ ఫలించింది పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యమంత్రి సైతం ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా, కలెక్టర్ విజయవంతంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# సౌందరయ్య కు ఘన నివాళులు



పరకాల, సెప్టెంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: భరతమాత ముద్దుబిడ్డ ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా మంగళవారంభారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సౌందరయ్య కు ఘనంగానివాళులు అర్పించారు. సౌందరయ్య చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , సౌందరయ్య కుమారుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో చిన్న జంగారెడ్డి ,కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, సిరంగి సతీష్, సంఘు పురుషోత్తం, కుక్కల విజయ్, పిట్ట వీరస్వామి, ఎర్ర రామన్న ,మార్త రాజభద్రయ్య ,మార్త బిక్షపతి, మిడిదొడ్డి నరేష్, వెలిశెట్టి శారద, నారాయణదాసు, దంచనాదుల సత్యం, కానుగుల గోపీనాథ్, ఆకుల రాజేందర్ ,ఆకుల శ్రీధర్, పైండ్ల రంజిత్, దంచనాల కిరణ్, గునుగంటి రఘుపతి, ముత్యాల దేవేందర్, గలీఫ్, కృపేందర్ రెడ్డి ,ఉడుత చిరంజీవి, మేకల ప్రవీణ్, తడక విక్రం, మరియు



బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి







భూపాలపల్లి ,సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని గిరిజనుల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మండలంలో గొల్ల బుద్ధారం నుండి రాజునాయక్ కుంట, దూదేకులపల్లి నుండి రేగడిగుట్ట వరకు 4 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు భూపాలపల్లి శాసనసభ్యుల గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంఖుస్థాపన చేశారు. అనంతరం గొల్ల బుద్ధారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ తాను రాష్ట్ర మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత గిరిజన తండాలు, ఆదివాసి వాడల అభివృద్ధికి 740 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టి మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంపన్నులు తినే సన్న బియ్యం నిరుపేదలు తినాలనే సంకల్పంతో చౌక ధరల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులతో పాటు నూతన రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణితో భూములకు హక్కులు లేక పట్టాలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, ధరణితో ప్రజలు జీవనపాదులు సైతం కోల్పోయారని, గత ప్రభుత్వం పేదల పొట్ట కొట్టిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ధరణిని రద్దుచేసి భూ భారతి చట్టం తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిరుపేద గౌరవప్రదంగా జీవించాలని రెండు పడక గదుల ఇండ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇండ్లు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గిరిజన, ఎస్సి, మైనారిటీ సంక్షేమ శాఖలలో పనిచేస్తున్న సిబ్బందికి పెండింగ్ ఉన్న వేతనాలు రెండు రోజుల్లో జమ చేస్తామని, ఎవరు ఆందోళన చెందొద్దని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు కోరిన విధంగా నిధులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. సమ్మక్క సారాలమ్మ జాతరను అంగరంగ వైభవంగా జరిపేందుకు 6 నెలల ముందే సమగ్ర కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. యూరియా కొరత పై మంత్రి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ వల్ల ఇతర దేశాల నుండి రావాల్సిన ముడి సరకు రాక కొరత ఏర్పడిందని కేంద్రంమంత్రి దృష్టికి తీసుకెళ్లి యూరియా కొరత లేకుండా చేస్తామని మంత్రి వివరించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అధికారం చేపట్టి 21 నెలల కాలంలో పేదల కష్టంలో భాగస్వాములు అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నీతి నిజాయితీగా రోజుకు 18 గంటలు పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన 8 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని తెలిపారు. ప్రతినెల ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలు చెల్లిస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10 లక్షల పెంచి నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ కార్డు లేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేసి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 58 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 20 వేల ఇండ్లు కట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 26 లక్షల 70వేల మందికి రుణమాఫీ చేశామని తెలిపారు. ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ధరణి రద్దుచేసి 12 సంవత్సరాలు సేద్యంలో ఉన్న రైతులకు భూభారతి చట్టం ద్వారా అన్ని హక్కులు కల్పిస్తామని తెలిపారు మహిళా ఉత్పత్తులను బ్రాండింగ్ చేసేందుకు అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో విద్యా, వైద్య రంగాలపై అత్యంత ఫోకస్ చేస్తున్నామని తెలిపారు.ఎస్డీఎఫ్ నిధుల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బడికిరాని పిల్లలు ఉండొద్దని ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు ఒక బాధ్యతగా, సవాలుగా తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మంత్రిగా భాధ్యత లు చేపట్టి మొదటిసారి జిల్లాకు విచ్చేసిన మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ అధికారిని మల్లీశ్వరి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధులల్లో నిబద్ధతతో పనిచేయాలి



**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**-జిల్లా కలెక్టర్ ను కలిసిన గ్రామ పాలన అధికారులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23,మేజర్ న్యూస (సూర్య): విధులలో నిబద్ధతతో పనిచేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.ప్రభుత్వం నూ తనంగా నియమించిన గ్రామపాలన అధికారులు భాధ్యతలు చేప ట్టిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ చాంబర్ లో గ్రామ పలనా అధికారులు కలిసి పూల మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామపాలనఅదికారులుగా గ్రామాల్లో నిబద్ధతతో పనిచేయాలన్నారు.

## బతుకమ్మ కుంటలో మొక్కలు నాటిన కలెక్టర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలో పచ్చదనం పరిశుభ్రత కొరకు జడ్పీ సీఈవో మాధురి షా తో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని అధికారు లకు సూచించారు. పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు మొక్కలు అందంగా పెంచా లన్నారు.బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ బతుకమ్మ కుంటలో పచ్చదనం కొరకు ఐదు లక్షలు మంజూరి అయినట్లు తెలిపారు 3 లక్షలు గుంతలు తీసేందుకు మొక్కల పరిరక్షణకు ఖర్చు చేయనున్నా మన్నారు. రెండు లక్షలు మొక్కలకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేశారు. బతుకమ్మ కుంటలో పచ్చదనం వెల్లి విరిసేందుకు, ఆహ్లాదం పెంచేందుకు 2వేలు చిన్న మొక్కలు, 40 పెద్ద మొక్కలు నాటనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ

గీసుగొండ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ,ఆరేపల్లి గ్రామస్తుల సహకారంతో వరంగల్ జిల్లాలోని ఎలగందుల వృద్ధాశ్రమంలో గొల్లపల్లి యూత్ భవాని మాత స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహ కులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం మంచిదని, ఆ దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు దీవించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదు

### సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్



తాడ్వాయి సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య : ముఖ్య మంత్రి మేడారం పర్యటన లొ భాగంగా మేడారం ప్రాంతంలో 8 గ్రామ పంచాయతీలు సమస్యలు, మేడారం అబివృద్ధి పై వినతి పత్రం ముఖ్యమంత్రి కి ఇవ్వనియకుండా పోలీస్ శాఖ వారు నిర్బంధం చేయడం సరికాదని సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజా సమస్యల మీద మాట్లాడే వారికి ఇచ్చే మర్యాద ఇదేనా అని ప్రశ్నించారు.స్థానిక మంత్రి సీతక్క ను ప్రజలు అత్యదిక మెజారిటీ తో గెలిపిస్తే ఒక్కగిరిజన పూజారిని పోలీసు శాఖ వారు ముందస్తు అరెస్టు చేస్తున్నారు అని జాతర పేరుతో నష్టపోతున్న రైతులు విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకుని వారికి నష్ట పరిహారం చెల్లించాలి అని కోరితే పట్టించుకోకుండా దాట వేస్తున్నారని తెలిపారు.జాతర అభివృధి కోసం మేడారం పరిసరాలు గ్రామ పంచాయతీల అభివృద్ధి కోరకు మెమొరాండం సిద్ధం చేసుకొని ముఖ్యమంత్రిని కలుద్దామని అనుకుంటే పోలీస్ అరెస్ట్ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. జాతర సమయం లో మేడారం,నార్లపూర్, కల్వపల్లి, బయ్యక్కపేట ,వెంగళాపూర్,కొండాయి గ్రామ పంచాయతీ లు కూడా జాతర సమయంలో పలు ప్రాంతాల్లో నష్టపోతున్నామని వినతి పత్రం ఇవ్వడానికి పోతే అరెస్టు చేయడం దారుణమని ఆయన తెలిపారు.

## అంగన్వాడీలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



కాటారం, సెప్టెంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: అంగన్వాడీలే కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సూపర్వైజర్ వీణ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని దామరకుంట అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వీణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి పోషకాలతో కూడిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, పాలు గుడ్లు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలు అంగన్వాడి కేంద్రాలలో అందించే సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడి లలో ఆటపాటలతో ప్రీ స్కూల్ విద్యను అందిస్తున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం బతుకమ్మ సంబరాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, అంగన్వాడి ఉపాధ్యాయులు జయలక్ష్మి, త్రివేణి, వసుమతి, కౌసల్య, ఆయాలు, మంజుల, వస్తాబి, ఆశా కార్యకర్త సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ పనులు వేగవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో సుమారు 6 కోట్ల తో నిర్మిస్తున్న సమీకృత మోడల్ మార్కెట్ భవన నిర్మాణ పనులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రజలకు అతి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు





# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి

### బిల్లుల చెల్లింపు కై క్షేత్రస్థాయిలో పరిశీలనలు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 వ డివిజన్లోని దీన్ దయాల్ కాలనీ, 50 వ డివిజన్లోని ఇందిరా కాలనీ, రాంపూర్ జవహర్ కాలనీ గోపాల్పూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు, రోడ్ల నిర్మిత సంబంధిత పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికం గా కొలతలు వేయించి ధ్రువీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంపూర్ ప్రాంతంలో బల్దియా ఉద్యానవనాల విభాగం ద్వారా సెంట్రల్ మీడియన్ లో ఏర్పాటు చేస్తున్న మొక్కలను కమిషనర్ పరిశీలించి సమర్ధ నిర్వహణకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈ రాగి శ్రీకాంత్, రాజ్ కుమార్, సారంగం, ఏఈ మేనక, హార్టికల్చర్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మేము సక్రమంగానే ఇండ్ల నిర్మాణం చేపట్టాం

### దళిత రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి

స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలోని ఎస్సీ కాలానిలో నిర్మిస్తున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ కాలనికి చెందిన దళితులు మంగళవారం స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దళిత రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి మాట్లాడుతూ తమకు గత 40 సంవత్సరాల క్రితమే ఆనాటి ప్రభుత్వం ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కాలనీ జనాభా రెండింతలు కావడంతో తాము ఆ పట్టా భూమిలో ఇండ్లను నిర్మిస్తున్నామని వాటిని అక్రమంగా నిర్మిస్తున్నారని అధికారులు పనులు ఆపారని పేర్కొన్నారు.ఒక ఇల్లును కూడా కూలగొట్టారని దానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.బాబా సాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన లైన్ దాటకుండా తాము సక్రమంగానే నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఆ ఇండ్ల నిర్మాణం నిలిపివేస్తున్నామని 15 రోజులలో తమకు పట్టాలు ఇవ్వాలని యాదగిరి కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.





# మేడారం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం





పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే రేవూరి ఘన స్వాగతం పలికారు, అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# గంగారంలో అర్ధరాత్రి అక్రమంగా యూరియా రవాణా

### ఆందోళన చేపట్టిన రైతులు

### గంగారం డీసీఎంఎస్-2 సీజ్ చేసిన వ్యవసాయ అధికారులు

కాటారం, సెప్టెంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గంగారం గ్రామంలో డిసిఎంఎస్-2 గోదాం నుంచి సోమవారం రాత్రి అక్రమంగా యూరియా తరలించారు. అక్రమంగా యూరియా తరలించినందుకు డీసీఎంఎస్ 2 సెంటర్ ముందు రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం డీసీఎంఎస్ 2 సెంటర్ కు 220 యూరియా బస్తాల వచ్చాయి. వాటిని మంగళవారం రైతులకు స్థానిక ఏఈఓ సమక్షంలో పంపిణీ చేయాల్సి ఉంది. నిబంధన ప్రకారం యూరియాను రైతుల ఆధార్, పట్టాదార్ పాస్ పుస్తకం ఆధారంగా, ప్రత్యేక యాప్ లో వారి పేర్లు నమోదు చేసి ఓటిపి వచ్చిన తర్వాత పంపిణీ చేయాలి. కానీ అట్టి నిబంధనాలకు విరుద్ధంగా సోమవారం రాత్రి సమయంలో దుకాణం అనుబంధంగా ఉన్న గోదాం నుంచి దుకాణం యజమాని సుమారు 140 బస్తాలను విక్రయించారు. ఈ





విషయంపై మంగళవారం డీసీఎంఎస్ సెంటర్ ముందు రైతులు ఆందోళన చేపట్టారు. ఒక రైతుకు ఒక బస్తా యూరియా ఇస్తుండగా పెద్ద మొత్తంలో యూరియా బస్తాలను ఎలా విక్రయిస్తారని రైతులు ప్రశ్నించారు. ఈ విషయం వ్యవసాయ అధికారులకు తెలపడంతో మహాదేవపూర్ ఏడిఏ శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ పరిశీలించారు. డీసీఎంఎస్ నిర్వాహకుడు ఈపాస్ లో నమోదు చేయకుండా, సరైన బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వకుండా, వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వకుండా అధిక ధరలకు అర్ధరాత్రి అమ్మకాలు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రు. 4 లక్షల 67 వేల ఎనిమిది వందల రూపాయలు సీజ్ చేసి అమ్మకాలను నిలిపివేసి, స్టాఫ్ సెల్ ఆర్డర్ తో పాటు షోకాజ నోటీసులు జారీ చేసి లైసెన్స్ సస్పెన్షన్ చేస్తున్నట్లు వెల్లడించారు. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అస్మా, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్



మంగపేట, సెప్టెంబర్ 23, సూర్య (మేజర్ న్యూస్):ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర పనులను పరిశీలించండికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు పంచాయతీ రాజ్ శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తదితర మంత్రులకు యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ శాలువా కప్పి, బోకే అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.2

## నీట్ ఫలితాల్లో మెరిసిన చెర్లపాలెం విద్యా కుసుమం ధర్మారపు లోకేష్






తొర్రూర్సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : దేశవ్యాప్తంగా వైద్య కళాశాల ప్రవేశాల కోసం నిర్వహించే అర్హత పరీక్ష ల్లో మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు యాకయ్య, మైహబూబా దంపతుల కుమారుడు ధర్మారపు లోకేష్ ఎంబిబిఎస్ సీటు సాధించాడు. లోకేష్ కు మంచిర్యాల మెడికల్ కాలేజ్ లో అడ్మిషన్ పొందాడు పేద కుటుంబంలో జన్మించి ఎంబిబిఎస్ సీటును సాధించడంతో గ్రామస్తులు అభినందించారు. మంగళవారం వీరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి , యాకుబ్ రెడ్డి , యాదవ సంఘం అధ్యక్షులు మల్లయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాకయ్య. మాజీ ఉపసర్పంచ్ లు, మహేందర్, వెంకయ్య, ధర్మారపు వీరస్వామి, వీరెంకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొని సన్మానం చేసి సత్కరించారు. భవిష్యత్తులో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మేడారానికి మహర్ధశ..!



మొదటి పేజీ తరువాయి..

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, ఎస్సి, ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్‌పార్లమెంటు సభ్యులుపొరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య, ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీక రించారు. గిరిజన కొమ్ము, కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎంకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు. ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిది ఆదాయం ఆశించి కాదు భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేయు భక్తులకు మరింత సౌకర్యవంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ద్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ మరియు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే, వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవా ర్లను సందర్శిస్తున్నాన ని, ఫిబ్రవరి 6, 2023న ఈ గడ్డమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టా నని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వా దంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ తల్లుల ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అని వివరించారుసంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చాం అని అన్నారు. సంప్రదా యంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా





ఉండాలనేదే మా అభిమతం అన్నా రు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మేడారంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డిజన్లను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి



రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గద్దెల పునరుద్ధరణ లో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా , జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయి తో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం, ఆదివాసి సాంప్రదాయాలు , గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. గతంలో సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధికారికంగా నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగిందని అదే మాదిరిగా నా కోరికను తీరుస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి జాతరను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని స్వయంగా ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని అదే మాదిరిగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆసీసుల ద్వారా సకల జనులు బాగుంటారని అన్నారు.ప్రజా పాలన రావాలని ముఖ్యమంత్రి మేడారం ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అదే విధంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి కి తల్లుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. వెయ్యేళ్ళ పాటు పటిష్టమైన రీతిలో ఉండేలా నిర్మాణం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గద్దెల విస్తరణ విషయంలో అనేక అపోహలు ఉన్న నేపథ్యంలో నిర్మాణం ఏ విధంగా జరగాల ని, ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం అనేది చాలా సంతోషంగా ఉందని తల్లుల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు తెల్లం వెంకట రావు, బాలు నాయక్, కడియం శ్రీహరి, డా. మురళి నాయక్ రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, తెలంగాణ అటవి అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ పధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఏటూరు నాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈఓ వీరస్వామి, జిల్లా అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# సీఎంకు పూల బోకే అందించి స్వాగతం పలికిన మండల అధ్యక్షుడు,మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్



తాడ్వాయి సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంగళవారం వనదేవతల గద్దెల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క హెలిప్యాడ్ కు చేరుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరేం లచ్చు పటేల్,మాజి సర్పంచ్ సునీల్ దొర పూల బోకే అందించి స్వాగతం పలికారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా



రాయపర్తి, సెప్టెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడోత్ సేవాలాల్ అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి పార్థివా దేహానికి రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులు అర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు తోడ్పడుతాయి

**ఆసి రెడ్డిపల్లి లో సీసీ కెమెరాలు ప్రారంభం**

**టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్**



టేకుమట్ల సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: సీసీ కెమెరాల ( నిఘా నేత్రాల ) తో నేరాల నియంత్రణ, నేరాల నిర్ధారణ సులభతరం అవుతుందని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ( నిఘా నేత్రాల ) ప్రారంభం, ద్వారక పేట గ్రామంలో నాలుగు సీసీ కెమెరాల పని తీరు పరిశీలన, రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి వల్ల ఉండే ఉపయోగం గురించి స్థానిక ప్రజలకు ఎస్సై దాసరి సుధాకర్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించవచ్చు అని, నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు త్వరితగతిన దొంగతనం చేసిన వ్యక్తులను గుర్తించవచ్చని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్ ఐ దాసరి సుధాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రిదేవి అలంకరణలో దుర్గామాత

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్23,మేజర్ న్యూస్(సూర్య):దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని రేణుక ఎల్లమ్మ గుడి వద్ద శ్రీమాత శరన్నవ రాత్రి ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత రెండవ రోజైన మంగళవారం శ్రీ గాయత్రి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు భక్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహా అన్నప్రసాద దాతలు గట్టు (బంగ్లా) శ్రీనివాసు, గట్టు వంశి , గట్టు తరుణ్, ఉత్సవ కమిటీ బాధ్యులు గడ్డం కృష్ణమూర్తి, గన్ను కార్తీక్, మునిగల విజయ్,పల్లెర్ల రంజిత్, దామెర శ్రావణ,గడ్డం విష్ణు, గట్టు వంశీ, గట్టు తరుణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్మాన కార్యక్రమానికి తరలి రండి

**కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య**



మల్హర్, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫక్షన్ హాల్ లో నేడు బుధవారం జరిగే ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్ రాష్ట్ర ఈ జి.సి. కౌన్సిల్ మెంబర్ గా నియమించిన సంధర్బంగా ఏర్పాటు చేసిన 'సన్మాన మహోత్సవ' కార్యక్ర మానికి మండల కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు మంత్రి రాజసమ్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు.

# పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**సిడిపిఓ డేబోరా**



రాయపర్తి,సెప్టెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ డేబోరా అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీ లోని 4 వ అంగన్వాడి సెంటర్ పోషకమాసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు.గర్భస్థ శిశువు నుంచి చిన్న పిల్లల వరకు పోషకాహారం అందిస్తే మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాధవి లత,అంగన్వాడి టీచర్లు ఐత కృష్ణవేణి,ఐత విజయ రాణి, గారే కవిత,శశిరేఖ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో కేబుల్ ఆపరేటర్ ఓదెలు మృతి




టేకుమట్ల సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: విద్యుత్ స్థంబానికి ఉన్న డిష్ వైర్లను సరిచేస్తు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై కిందపడి తల పగిలి డిష్ కేబుల్ ఆపరేటర్ సాద ఓదెలు (50) మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, స్థానిక ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపిన కథనం ప్రకారం, టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాద ఓదెలు(50) మంగళవారం ఉదయం విద్యుత్ స్థంబానికి ఉన్న డిష్ వైర్లను నిచ్చెన సహాయంతో ఎక్కి సరిచేస్తున్నాడు. ఈక్రమంలో తన చేయి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి షాక్ కి గురై కింద ఉన్న సీసీ రోడ్డుపై పడిపోయాడు దీంతో తల పగిలి తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుదాకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పంచానామా నిర్వహించి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు. మృతుడి కి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య రజిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. కాగా సాద ఓదెలు మరణ వార్త తెలుసుకున్న ఉమ్మడి అంకుషాపూర్ గ్రామ ప్రజలందరూ, కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరు మున్నూరుగా విలపించారు. సాద ఓదెలు అకాల మరణంతో అంకుశ పూర్, సోమనపల్లి గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదవశాత్తు మరణించిన సాద ఓదెల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి అంకుశాపూర్ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరారు.

# విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం నూకల



### భవిష్యత్ తరాలకు మార్గదర్శకం నూకల నాయకత్వం

### పార్టీలకతీతంగా ప్రజాసేవ...

### రాజకీయాల్లో శాశ్వత శత్రువులు వుండరు

### తుమ్మల నాగేశ్వర్ రావు

### నూకల విగ్రహంను ఆవిష్కరించిన

### మాజీ ఎంపి ఆర్.సురేందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (మరిపెడ): సెప్టెంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం నూకల నరేష్ రెడ్డి అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ విప్ డా. జాటోతు రాంచంద్రునాయక్, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిలతో కలిసి ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఏరువాక వ్యవసాయ క్షేత్రం వద్ద ఆయన కుమారులు అభినవ్ రెడ్డి, అనిరుథ్ రెడ్డి ఏర్పాటు చేసిన నూకల నరేష్ రెడ్డి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్నేహ యూత్ వ్యవస్థాపకులు నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి ,విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తుమ్మల హాజరయ్యారు. అనంతరం



నూకల పై సాంస్కృతిక సారథి రచించిన పాటల సి డి ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. నూకల తో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకన్నారు. పార్టీలకతీతంగా ఆయన చేసిన ప్రజా సేవ రాజకీయాల్లో భవిష్యత్ తరాలకు నరేష్ రెడ్డి మార్గదర్శకమని వారు అనుసరించిన మార్గం ఆచరణాత్మకమని ఆయన అన్నారు. నివాళులర్పించిన ప్రముఖులు..నూకల ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని సుమారు పదివేలకు పైగా ప్రజానీకం తరలి రాగా, రాష్ట్ర స్థాయి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్ ,ఖమ్మం



ఎంపి రఘురాం రెడ్డి, డీసీసీ జిల్లా ప్రెసిడెంట్ జిన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోతు నెహ్రూనాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, నాయకులు గుగులోతు రవినాయక్, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, రాంలాల్,కాలం రవీందర్ రెడ్డి, అంబరీష ఉన్నారు. బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు డీఎస్ రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,పెద్ది సుదర్శన్ రెడ్డి ,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు, అచ్యుతరావు, మార్తినేని ధర్మారావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మెన్ కుడితి మహేందర్ రెడ్డి, ముఖ్వా విజయ్ బాబు, ఆర్ ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,పాల్వాయి రాంమోహన్ రెడ్డి,ఫరీద్,నూకల కిషన్ రెడ్డి, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా, జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా బాధ్యులు వీరాంజి తో పాటు పార్టీలకతీతం గా నాయకులు పాల్గొని వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.



## టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా బోనాల సాంబయ్య



పర్వతగిరి( సెప్టెంబర్ 23)సూర్య న్యూస్: పర్వతగిరి మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన పర్వతగిరి మండల (నవతెలంగాణ) సీనియర్ పాత్రికేయులు బోనాల సాంబయ్య టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిలిస్ట్ ఫెడరేషన్) జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో సోమవారం జరిగిన టి డబ్ల్యూ జే ఎఫ్ మూడవ జిల్లా మహా సభలు నిర్వహించారు.ఈ సభలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెండోసారి ఆ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బోనాల సాంబయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్జ కార్యదర్శులు బొక్క దయాసాగర్,చంద్ర శేఖర్,జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ మరియు నాతో పాటు ఎన్నికైన నూతన కమిటీకి మరియు తోటి జర్నలిస్టు మిత్రులకు మంగళవారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇదే మండలానికి చెందిన ఎం డి.రఫీ (ఎ. వి న్యూస్ రిపోర్టర్) కి జిల్లా కార్యవర్గం లో ఈ సి మెంబర్ గా చోటు కల్పించడం హర్షణీయం అన్నారు.

## రావణ వద కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



రాయపర్తి, సెప్టెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామంలో యువ శక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించే రావణ వద కార్యక్రమంలో పాల్గొనాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వాన పత్రిక యూత్ క్లబ్ సభ్యులు మంగళవారం అందజేశారు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి రావణ వద తప్పకుండా హాజరవుతానని క్లబ్ సభ్యులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గుమ్మడి రాజు వెంకన్న శ్రీను జిగోజు అశోక్ ముప్పిడి శంకర్ మార్గం శ్రీను కత్తి వెంకన్న మండల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## నెక్కొండ ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామారపు రాము

### నెక్కొండ ల్యాండ్రీ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



నెక్కొండ , సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):నెక్కొండ మండల ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు నెక్కొండకు చెందిన రామా రపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కొండ పట్టణం లో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా రాము, మిగతా కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.కమిటి గౌరవ అధ్యక్షులుగా రామరపు వీరస్వామి, బండి రామస్వామి, ఉపాధ్యక్షులుగా రామారపు శ్రీమన్నారాయణ, రామారపు భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్, కోశాధికారిగా పోట్లపల్లి వీరస్వామి, కార్యదర్శులుగా పైండ్ల సురేష్, రాయరాకుల సాంబయ్య, ఆడిటర్లుగా రామారపు విజేందర్, రామారపు విజయ్, ముఖ్య సలహాదారులుగా పైండ్ల కుమారస్వామి, మునుకుంట్ల వెంకన్న, సభ్యులుగా రామారపు రమ, రామారపు యాకమ్మ, పొట్లపల్లి భరత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ప్రభుత్వం లాండ్రీ షాపులకు విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ రుణాలను అందించి ఆర్థిక తోడ్పాటును అందించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# దళిత కాలనీ పై వివక్ష సిగ్గుచేటు

- రోడ్లపైనే పిచ్చి మొక్కలు మంచినీటి గేట్ వాల్!
- తొలగించకుంటే ఆందోళన చేస్తాం!
- డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్
- ప్రజాపాలన అంటే ఇదేనా?
- అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని డిమాండ్



హసన్పర్తి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య). దేవన్నపేటలోని దళిత కాలనీ పై అధికారులు ప్రజాప్రతినిధులు చిన్న చూపుతో వివక్షతలు ప్రదర్శిస్తున్నారని రోడ్లపైనే పిచ్చి మొక్కలు మంచినీటి గేట్ వాళ్లు నిర్మించి పారిశుద్ధ నిర్వహణను సక్రమంగా నిర్వహించడం లేదని మరియు రెండు ఎస్సీ కాలనీల్లో మురుగునీటి కాలువలను కూడా నిర్మించకపోవడం శోచనీయమని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలంలోని జిడబ్ల్యూఎమ్సి విలీన గ్రామమైన 65వ డివిజన్ దేవన్నపేటలోని దళిత వాడలో గల నేతాజీ కాలనీ నుండి బతుకమ్మ కాలనీ 1 వరకు రోడ్లపై పెరిగిన పిచ్చి మొక్కలను,మురుగునీటి కాలువతో పాటు రోడ్డుపై ప్రయాణానికి అడ్డుగా ఏర్పాటు చేసిన మంచినీటి గేట్ వాల్, మురుగునీటి కాలువలు లేని ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న నాయకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు దళితవాడలో ఉన్న సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వెంటనే రోడ్డుపైన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, మురుగునీరు సక్రమంగా సైడ్ కాలం నుండి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డుపై అడ్డుగా ఉన్నా మంచినీటి గేట్ వాళ్లు తొలగించి వేరే ప్రాంతంలో నిర్మించాలని లేనిపక్షంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్,ప్రముఖ న్యాయవాది బి. సారంగపాణి, డి.బి.ఎఫ్ 65వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్,చుంచు సుందర్, రంజిత్,వివేక్, క్రాంతి, సంతోష్, సాయి, కాలనీ వాసులు, పాల్గొన్నారు.



# ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుంది

- అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ విధానం.
- వివిధ గ్రామాల నుండి 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక
- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్



కమలాపూర్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని,అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ విధానమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలో ప్రణవ్ సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన కుల సంఘాలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు యూత్ సభ్యులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ విద్య,వైద్య నైపుణ్యం పై తాము దృష్టిపెట్టామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ కు ఏటీసీ కాలేజీని మంజూరు చేపించామని,రాబోయే రోజుల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కూడా మంజూరు చేపిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లామని అన్నారు. రాజకీయంగా ఉన్నత పదవులు అనుభవించిన వారు ఈ విషయంలో ఎందుకు దృష్టి పెట్టలేదన్నారు. కమలాపూర్ బస్ స్టాండ్ కు సంబంధించి ఇదివరకే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హాస్పిటల్ కు సంబంధించి దామోదర రాజనర్సింహకు నివేదికలు అందజేశామని త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా హుజూరాబాద్ లో మూడు మార్కెట్ చైర్మెన్ లు,గుళ్ళకు చైర్మెన్ లను నియమించామని,ఎంపీ,ఎమ్మెల్యే ఉన్నా నియోజకవర్గానికి వారు చేసింది ఏం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే వారి పని అని ఎద్దేవా చేశారు. తాము గతంలో చెప్పినట్టు ఓడిన ప్రజల మధ్యనే ఉన్నానని భవిష్యత్తులో కూడా ఉంటానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీని పరామర్శించిన ప్రణవ్



కమలాపూర్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో గాయాలయ్యాయి. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## రామచంద్రయ్య మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



నెల్లికుదురు,సెప్టెంబర్,23మేజర్ న్యూస్(సూర్య) బిఆర్ఎస్ జిల్లా నాయకుడిగావిశ్రాంత ఉద్యోగి నందారపు రామచంద్రయ్యఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూనిమ్స్ ఆసుపత్రిలో చికత్స పొందుతూమంగళవారం మృతి చెందడంతో వారి స్వగ్రామమైన బొడ్లాడలోనిస్వగృహానికి నెల్లికుదురుమండలానికిచెందినబిఆర్ఎస్ నేతలు వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరంవారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యాయామ ఉద్యోగిగా,టిడిపిలో క్రియాశీల నాయకుడిగా,బి ఆర్ ఎస్ పార్టీ స్థాపన నుండి ఉద్యమంలో పాల్గొంటూనెల్లికుదురు మండలంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. అటువంటిది ఆయన మరణంతోగ్రామంలో మండలంలో విషాదఛాయలు అలముకున్నాయనిఅన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, మందఅశోక్,విజయ్ యాదవ్, మాధురి ప్రశాంత్, గడలరాము తదితరులు ఉన్నారు,

## ఆయుష్ వేద పంచకర్మ వెల్నెస్ మెగా వైద్య శిబిరం




జనగామ టౌన్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జాతీయ ఆయుర్వేదిక పదవ దినోత్సవం పురస్కరించుకొని సాయిరాం కన్వెన్షన్ హాల్లో ఆయుష్ మరియు వేద పంచకర్మ వెల్నెస్ సెంటర్ వారిచే మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది జిల్లా వైద్యాధికారి డాక్టర్ మమత మాట్లాడుతూ సుమారు 300 పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందించిన కాసుల శ్రీనివాసు మాశెట్టి గణేష్ శ్రీనివాస్ రెడ్డి వీరిని జిల్లా వైద్యాధికారి అభినందించడం జరిగినది.

# రాజ్యాంగం పై గౌరవం ఉంటే పదవికి రాజీనామా చెయ్యాలి





## - స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

లింగాలఘనపురం సెప్టెంబర్ 23 ( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాలఘనపురం మండల కేంద్రంలో ఊరూరుకి బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి పథకాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎంఎల్ఏ తాటికొండ రాజయ్య పర్యటిస్తూ.అనంతరం నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాటికొండ రాజయ్య మాట్లాడుతూ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతున్న కడియం శ్రీహరి రాజీనామా చేయాలి ఆని అన్నారు కడియం శ్రీహరికి రాజకీయ చరిత్ర ఉన్నా ఈ రోజు ఏ పార్టీలో ఉన్నాడో చెప్పడానికి మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. గోబెల్ ప్రచారం చేసుకోవడంలో కడియం శ్రీహరి దిట్ట అని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో కనిపిస్తుందని, 21 నెలల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ ప్రజలకు కడియం శ్రీహరి చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు తట్టమట్టి కూడా తీయలేదని విమర్శించారు. కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీకి నిధులు కూడా తీసుకురాలేని చేతకాని వ్యక్తి అని ఘాటుగా విమర్శించారు. ఇక కడియం శ్రీహరి ఏమి చేయలేక,మరోసారి పోటీ చేయనని చేతులెత్తేశారన్నారు.దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,చిట్ల ఉపేందర్ రెడ్డి, సేవెల్లి సంపత్, ఎదునూరి వీరయ్య ,గండి యాదగిరి,సిహెచ్ శేఖర్, దుంబల భాస్కర్ రెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి, సానిక మధు, యూత్ లీడర్ దయ ఉపేందర్, మహేశ్, శ్రీహరీ ,గోరిగే మదర్, రేగు శ్రీశైలం, ఆంజనేయులు, విష్ణు వెంకటేష్, పాల్గొన్నారు.



# వనదేవతల సన్నిధిలో ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 23: ముఖ్యమంత్రి మేడారం పర్యటనలో భాగంగా ఉమ్మడి జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



## లయన్స్ ఆఫ్ అదబ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



జనగామ టౌన్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణ కేంద్రంలోని 4 వ వార్డుకు చెందిన జనగామ లయన్స్ ఆఫ్ అదబ్ శ్రీభాష్యం రఘు వారి అమ్మ శ్రీభాష్యం జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం రోజున విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## వికలాంగుల పెన్షన్లపై సన్నాహ సదస్సు



రేగొండ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండలంలోని రేపాక గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువుల సమావేశం మంగళవారం జరిగింది. మండల ఇన్చార్జి దోర్నాల రాజేందర్ మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతి అధ్యక్షతన ఈ సమావేశం జరగగా, ప్రధాన అతిథులుగా ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు అంబాల చంద్రమౌళి మాదిగ, జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్లు రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నేడు రేగొండ మండల కేంద్రంలో జరగబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల సన్నాహ సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, నూతన పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, యువసేన నాయకులు, రేగొండ మండల ప్రధాన కార్యదర్శి కొండమల్ల విష్ణు మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కుడా చైర్మన్ ఇనగాల





హనుమకొండ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ను వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా హనుమకొండ లోని వారి నివాసానికి ఆహ్వానించారు. ఈసందర్భంగా సబ్యసాచి ఘోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వరంగల్ జిల్లా కి చెందిన పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

# బస్సు రాదు.. అవస్థలు తీరవు..

- తొర్రూర్ టు పెద్దముప్పారం బస్సు సర్వీస్ నిలిపివేత
- బస్సు సర్వీసులను నిలిపివేయడంతో విద్యార్థులకు తప్పని నిత్యతిప్పలు
- జిల్లా కలెక్టర్ మా గోడు వినండి...బస్సు సర్వీసులను పునరుద్ధరించండి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న పెద్దముప్పారం గ్రామ ప్రజలు,విద్యార్థులు



దంతాలపల్లి,సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసులను గత ఆరు నెలల నుండి నిలిపివేయడంతో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,కూలీలు,ఉద్యోగులు అనేక అవసరాల రీత్యా ప్రయాణాలు చేసే గ్రామ ప్రజలకు నిత్యం తిప్పలు తప్పడం లేదు. వారంతా ఆటోలు ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది.పాఠశాలల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. మంగళవారం విద్యార్థులు గ్రామ బస్టాండ్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామానికి తొర్రూర్ డిపో నుండి బస్సు సర్వీసులు ఉండేవని, గతంలో రోడ్డు బాగ లేకున్నప్పటికీ కూడా బస్సు సర్వీసులు నడిచాయని, నూతనంగా డబుల్ రోడ్డు నిర్మించిన తర్వాత బస్సు సర్వీసులను తీసివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రామవరం,తూర్పు తండా, రేఖ్యతండా,మేగ్యాతండా, నిదానపురం,ఆగాపేట గ్రామాల ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా వందలాది మంది విద్యార్థులం దంతాలపల్లి,తొర్రూరు పట్టణాలలోని వివిధ పాఠశాల,కళాశాలలో చదువుతున్నామని, ఆటోలను ఆశ్రయించాల్సి పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ పాఠశాలలు చదివే విద్యార్థులు పాఠశాల బస్సులో రావాల్సి వస్తుంది. ఇందుకోసం ప్రతి నెల రు .1200 నుండి 2000 వరకు హెచ్చించాల్సి వస్తుంది.ఇందుకు పేద మధ్యతరగతి కుటుంబాలలోని విద్యార్థులకు భారంగా మారింది. ఆర్టీసీ బస్సు నడిపితే విద్యార్థినిలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులు అయితే రాయితీని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. తద్వారా ఎంతో సొమ్మును ఆదా చేసుకున్న అవకాశం ఉంటుందని,ఆయా గ్రామాల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిలిపివేసిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు కాబట్టి జిల్లా కలెక్టర్ మా గోడు విని తక్షణమే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని వేడుకుంటున్నారు.

**బస్సు సర్వీస్ లేక ఇబ్బంది పడుతున్నాం**



**విద్యార్థి పూర్ణ చందర్**

తొర్రూరు సమత ఇంటర్మీడియట్ కాలేజీలో మొదటి సంవత్సరం చేరి నప్పుడు మా ఊరికి బస్సు వచ్చేది. ఈ ఏడాది బస్సు సర్వీసును రద్దు చేశారు. బస్సు ఎక్కాలంటే 5 కిలోమీటర్ల దూరంలోని దంతాలపల్లి మండల కేంద్రానికి వెళ్లాలి. రోజు మా నాన్న పనులు మానుకొని మండల కేంద్రంలో దింపి మళ్ళీ సాయంత్రం వస్తున్నారు.నాన్నకు ఏమైన పనులు ఉంటే ప్రైవేటు వాహనాలు ఆటోలు ఎక్కాలి,లేదంటే కాలేజీ మానేయాలి.చాలా మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.



**విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు: అధ్యాపకుడు చిల్ల రామకృష్ణ**

పెద్దముప్పారం గ్రామం నుండి తొర్రూరు సమత ఇంటర్మీడియట్ కళాశాలలో 50 మంది విద్యార్థు లతో పాటు వివిధ కళాశాలల్లో వి ద్యార్థులు ఇంటర్, డిగ్రీ చదువుతున్నారు.బస్సు సర్వీసులను నిలిపి వేయడంతో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల హాజరు శాతం తగ్గింది.సమయానికి కళాశాలకు రాలేక,మేము చెప్పే పాఠాలు వినకపోవడంతో చదువు నేర్చుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారు.సంబంధిత అధికారులు బస్సు సర్వీసులను పునరుద్ధరించి,విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.

**పట్టించుకోవడం లేదు : గ్రామస్తుడు ఈదురు శ్రీనివాస్**



ఆర్టీసీ బస్సులు నడపాలనిఅధికారులను ఎన్ని సార్లు వినతి పత్రాన్ని ఇచ్చి కోరిన పట్టించుకోవడం లేదు. రోడ్డు నిర్మాణ ంతో కొన్ని రోజులు బస్సు నడవలేదు. కానీ ఇప్పుడు డబల్ రోడ్డు నిర్మించినప్పటికీ బస్సులు నడవడం లేదు. దాదాపు ఏడాదిగా బస్సు సర్వీసులను ఎందుకు నిలిపివేశారో అర్థం కావడం లేదు.అధికారులు స్పందించి వెంటనే బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి.

# సిరంగి సౌందరయ్యకు ఘన నివాళులు

ఆత్మకూరు సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): నక్సలైట్ లచే హత్య చేయబడ్డ, భారతీయ జనతా పార్టీ నాయకులు,భరతమాత ముద్దుబిడ్డ షాహిద్ సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా బిజెపి ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో సౌందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పి ంచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్ ,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు , బిజెపి మాజీ మండల అధ్య క్షులు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చ నియోజ



కవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి, మాజీ మండల ప్ర ధాన కార్యదర్శి బొల్లెపల్లి రాజు గౌడ్, బీజేవైఎం



మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ,మహిళా మోర్చా మండల అధ్యక్షులు వేములపల్లి శ్రీలత, మండల కోశాధికారి జక్కుల మహేందర్ ,భూత్ అధ్యక్షులు బూరదశరథం, ప్రశాంత్ , రవి, కుమారస్వామి ,భయ్యా శ్రీనివాస్, అయోధ్య రామనాథం, రామారావు ,భయ్యా సమ్మయ్య, రఘుపతి భయ్యా బిక్షపతి ,కుక్కల సదానందం ,సురేష్ అఖిల్ , రామకృష్ణ , బిక్షపతి, యాకూబ్ ,మహేందర్ ,ప్రభాకర్ రాజేశ్వరరావు ,సమ్మయ్య, రవి, నామని ఐలయ్య ,భయ్యారాజు ,ఐలయ్య, సాయి ప్రీతం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఠాకూర్ అజ్మీరను సన్మానించిన కవులు కళాకారుల ఐక్యవేదిక



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్):- కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ అధ్వర్యంలో యువ రచయిత ఠాకూర్ అజ్మీరను బుధవారం ఘనంగా సన్మానించారు. జనగామ విజయ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత బంజారా సేవా సంఘం నిర్వహణలో "ద రెబల్ ఆల్గోరిథమ్" అనే పుస్తకాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ఠాకూర్ అజ్మీరను ఐక్యవేదిక సన్మానించి అభినందించింది. జనగామ జిల్లాకు చెందిన 17 సంవత్సరాల యుక్త వయస్సులో కలిగిన ఠాకూర్ ఆంగ్లంలో పుస్తకం రాసి ముద్రించడం గొప్ప విషయమని అంటూ ప్రోత్సాహిస్తున్న తండ్రి, తెలంగాణ ఉద్యమకారులు,మాజీ సర్పంచ్ అజ్మీర స్వామి నాయక్, మంగమ్మ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, కవి హృదయం సాహిత్యవేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహచారి, పోతన సాహిత్య వేదిక కల్నల్ మాచర్ల బిక్షపతి,కవులు,వ్యాఖ్యాతలు డాక్టర్ వేముల సదానందం, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గుండె కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల నియామకాలు జరుగట్లేదు

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరీ కిరణ్**

**- ఆమరణ నిరాహారదీక్షకు పూర్తి మద్దతు తెలిపిన రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం**



నెల్లికుదురు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) నీళ్లు,నిధులు, నియామకాల కొరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాజకీయ నియామకాలు జరుగు తున్నాయి.కానీ నిరుద్యోగుల నియామకాలు జరుగట్లే దని,ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 2 లక్షల ఉద్యోగాలు సంవత్సరం తిరగకముందే భర్తీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలనిరాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం ఉపాధ్యక్షుడు కోటగిరి కిరణ్ అన్నారు.మంగళవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల తరుపున 8 రోజుల నుండి ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న ఉపాధ్యాయుడు అశోక్ కి తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం తరపున ప్రతి ఒక్కరం కూడాతమసంపూర్ణ మద్దతుతో కూడిన సంఘీభావం తెలుపుతున్నామని, ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడంవల్ల ప్రభుత్వానికి నిరుద్యోగులపై ఎంతప్రేమ ఉందో తెలుస్తుం దని, రాష్ట్రంలో నిరంకుషత్వ,నియంతృత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ఉపాధ్యా యుడు అశోక్‌కి జరగరానిది ఏదైనా జరిగితేనేపాల్ తరహా లో నిరుద్యోగులమంతా ఏకమై నియంత నాయకులను తరిమి కొడతామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా నూతన ఉద్యోగ నియా మకాలలో (డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటాలో) 1996 నాటి స్టేట్ సర్వీస్ రూల్స్( 33.33% ), సబార్డినెట్ సర్వీస్ రూల్స్ (30%) అమలు చేస్తూ నిరుద్యోగుల నడ్డివిరుస్తుందని, రాజకీయ నాయకులకు అనుకూలంగా కావలసిన పాలసీలను, జీవోలను వాళ్ళఇష్టానుసారంగా మార్చుకుంటున్నారని అన్నారు. నిరు ద్యోగుల విషయంలో వినతి పత్రాలు ఇచ్చిన, ధర్నాలు చేసిన, కోర్టులు చెప్పిన వినకుండా ఉక్కు పాదం మోపుతున్నారని,రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడుతున్నారని గుర్తు చేస్తూ,తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో పాత రూల్స్ మార్చి కొత్త రూల్స్ ప్రవేశపెట్టి నిరుద్యోగులకు నోటిఫికేషన్ అందించాలనిఅన్నారు. పాలకులు త్వరలో అనే పదం విడనాడి రివైజుడు జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగ కల్పన (డీఎస్సీ,గ్రూప్స్, పోలీస్, జిపిఓ, ఏఈఈ మొదలగు పోస్టులను) చేయాలని, డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల డైరెక్ట్ రిక్రూట్మెంట్ శాతాన్ని పెంచాలని, మినీ డీఎస్సీ కాకుండా మెగా డీఎస్సీ ద్వారా టీచర్స్, గురుకుల, మోడల్ స్కూల్స్, పీడి, పిఈటి, లైబ్రేరియన్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ భర్తీ చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో అధికార పక్షాన్ని, ప్రశ్నించలేని ప్రతిపక్షాలను అడ్డు కుం టామని, అవసరమైతే సెక్రటేరియట్, అసెంబ్లీ, సీఎం ఇంటి ముట్టడి కార్య క్రమాలు కూడా నిర్వహించుటలో వెనకాడబోమని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలవాది పాండులు డిమాండ్ చేసారు.

# బిజెపి సర్కార్ సంబరాలు అనడం విడ్డూరం




## - సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వెలుగు శ్రావణ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లు ప్రజలపై జిఎస్టి భారం మోపి ఇప్పుడు సంబరాలు అనడం విడ్డూరం అన్నారు గత పది ఏళ్లలో పన్నుల పేరు మీద టాక్స్ ల పేరు మీద దేశ ప్రజలపై కోట్ల రూపాయల భారం వేసి ఇప్పుడు సంబరాలు చేసుకోవడం అని మోడీ అనడం సిగ్గుచేటు అన్నారు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాడన్నారు దేశ సంపదను ఆదాని అంబానీ లకే దోచిపెడుతున్నాడు అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నాడు అన్నారు పదేళ్ల మోడీ పాలనలో దేశ ప్రజలందరూ సంతోషంగా లేరన్నారు మోడీ శకం పూర్తవుతుందని అందుకే జిఎస్టి వీరా సంబరాలు చేసుకోవాలని కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు అన్నారు మోడీ నిజస్వరూపం దేశ ప్రజలకు తెలిసిపోయిందని ఇక మోడీ పతనం తప్పదు అన్నారు రాష్ట్రాలకు యూరియా సరఫరా కోటా ప్రకారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడన్నారు ముఖ్యంగా తెలంగాణలో రైతులను నడ్డి విరిచిన మోడీ పతనం ప్రారంభమైందన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ఆంక్షలు సడలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు ఎంతోమంది అర్హులు కోరీల పేరుతో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో పేరు ఉన్న కూడా కట్టలేకపోతున్నారని అధికారులు ముఖ్యంగా ప్రభుత్వం ఆంశాలను ఎత్తివేసి జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలన్నారు . సెప్టెంబర్ 25న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం రోజున బతుకమ్మ 5వ రోజు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం ముందట ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహిస్తున్నట్టు వేలాదిగా ప్రజలు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు మానుకోట మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉన్నాయని పండుగలు నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని ప్రధాన ఏరియాలలో లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ వీరవెల్లి రవి , ఎండి మహమూద్ ఆబోతు జలగం ప్రవీణ్ మంద శంకర్ ఎర్రో జు పద్మ నాంచారి దాసు చిట్టి మల్ల రామచంద్రు బేతమల్ల శ్రీనివాస్ అల్లి వేణుగోపాల్ రెడ్డి దిడ్డి నరసయ్య సింగు శ్రీనివాస్ తోట రమేష్ ఉస్మాన్ తండ శ్రీనాథ్ బొమ్మన లాలు బల్లెం శ్రీకాంత్ పాల్గొన్నారు



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

### - బిజెపి మంచి కార్యకర్తను కోల్పోయింది
### - మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్





దంతాలపల్లి, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కేంద్రానికి చెందిన మండల బిజెపి యువమోర్చా నాయకుడు అల్లం సాయికుమార్ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ లు మంగళవారం పరామర్శించారు.మృతుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరం అన్నారు.వారి వెంట రాష్ట్ర నాయకులు లునావత్ నెహ్రూ నాయక్,సంగీత,చీకటి మహేష్ గౌడ్,భరత్ గౌడ్,పూర్ణచందర్,మురళీ తదితరులు ఉన్నారు.

# సరైన పోషణతో భవిష్యత్తు తరాలను రూపుదిద్దుదాం

### - ఏసిడిపిఓ విజయలక్ష్మి






నెల్లికుదురు సెప్టెంబర్23 మేజర్ న్యూస్(సూర్య) చిన్నారులకు సరైన పోషణఅందజేస్తూ భవిష్యత్ తరాలకుఆరోగ్యాన్ని అందజేద్దామనిఏ సి డి పి ఓ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనెల్లికుదురు సెక్టార్లోపోషణ మాసం వేడుకలనుసూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించి,పోషక ఆహార ప్రదర్శనతో పాటుగా బతుకమ్మఆడుతూప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిడిపిఓ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటినుండిపిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పౌష్టికరమైన పోషణతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,కిషోర బాలికలు,తల్లులు,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

### - ప్రధానోపాధ్యాయులు రాందాస్



నెల్లికుదురు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకుఆలేరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులురాందాస్ అన్నారు.మంగళవారంమండలంలోని ఆలేరుజడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలోమండల విద్యాశాఖ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాందాసు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురవిలో మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్స్ బాలుర క్యాంపు యందు ఈరోజు జరిగిన ఫైనల్ సెలక్షన్ యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆలేరు పాఠశాలవిద్యార్థులు బానోతు సాయి చరణ్, ఎండి సమీర్ , %వా%. నవదీప్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని,రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 25 నుండి 28 వరకు నిజాంబాద్ జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సంద వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి జాయింట్ సెక్రటరీలు చాంప్లా నాయక్, రాసమల్ల అనిల్ పాల్గొన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ ఇమామ్ ని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ని గ్రామస్తులు ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

# ఘనంగా వేణు పుట్టినరోజు వేడుకలు




నెల్లికుదురుసెప్టెంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సీఎం రేవంత్ రెడ్డి సైన్యం నాయకులు గడ్డమిది వేణు పుట్టినరోజు వేడుకలు మంగళవారంమండల కేంద్రంలో ఘనంగాశాలువా కప్పి సత్కరించి,కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు.అనంతరం నాయకులుమాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య,మాజీ ఎంపీపీ జెల్ల వెంకటేష్,దాసరి ప్రకాష్,సిపిఎం పార్టీ నాయకులు బాబు గౌడ్, డైరెక్టర్ భాస్కర్,సమరం, ,ప్రశాంత్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం
# వాలంటీర్లు కృషి చేయాలి



## - ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

నెల్లికుదురు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) నేటి యువత డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్అన్నారు. మంగళవారంరామన్న గూడెంలో నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో 4వ రోజునవాలంటీర్లు యోగా చేసిగ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళముక్కలను తొలగించి శుభ్రపరిచిఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్యశిబిరంలోగ్రామస్తులు,యువత,వయోవృద్ధులు పాల్గొని తమ అనారోగ్య సమస్యలను మిడ్ లెవెల్ హెల్త్ ప్రమోటర్ వినీత్ కు తెలియజేసి, టాబ్లెట్స్, సిరప్స్, ఆయింట్మెంట్లను తీసుకున్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని కావున అందరూ ఆరోగ్యంగా ఉండడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతోపాటు, చదువు, ఉద్యోగం,కుటుంబం,సమాజంలోప్రతిష్టకోల్పోతారని అన్నారు. మత్తు పదార్థాలు చట్టవిరుద్ధం, వాటి వాడకం జైలు శిక్షలకు దారితీస్తుందని తెలిపారు. డ్రగ్స్ వాడకం వల్ల యువత చెడు వ్యసనాలకు గురవుతున్నారని, వాటిని నిర్మూలించడానికి వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సమాజాభివృద్ధి యువత పైన ఆధారపడి ఉందని కావున యువత చెడువ్యసనాలకు లోను కాకుండా, సద్గుణాలను కలిగి ఉండాలని అన్నారు. వాలంటీర్లు "డ్రగ్స్కు దూరంగా సమాజ సేవలో ముందుండాలి" అనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సలీం, కార్తీక్, ఇమ్మానియేల్, శ్రీకాంత్, జేమ్స్, అశ్విక్, మహేష్, దేవేందర్, సంగీత, మీనాక్షి, దివ్య, శశి, చంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామన్నగూడెం ప్రత్యేక శిబిరంలో గ్రామస్తుల సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ గాయపడిన సమయంలో, ఆపదలో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, కావున గ్రామంలోని యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ గారు హాజరవుతారని తెలిపారు.




# లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

## - ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్

కొత్తగూడ సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల నాయకులు సమావేశ%శీ%లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు మల్లెల రాము, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దనసరి రాజేష్ మాట్లాడుతూ చట్ట బద్దత లేని లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, వలసలు రావడంతో అసలు ఎస్టీలైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. వాస్తవాలు ఉంటే సుప్రీం కోర్ట్ కీ సమర్పించాలి అంతే కానీ ఆదివాసీలను అవమాన పరిచే విధంగా సామజిక మధ్యమాలాలో హేళనగా మాట్లాడం మానుకోవాలి. ఆదివాసీలను హేళన చేసే విధంగా మాట్లాడితే ఏజెన్సీ ఏరియాలో ఆదివాసీలు అగ్రహానికి గురికాక తప్పదని, ఈ రిజర్వేషన్ పోరాటంలో ప్రతి ఆదివాసీగూడెం నుండి ఆదివాసీ ప్రజలు, యువతీ యువకులు ఉద్యోగులు,ప్రజా ప్రతి నిధులు పాల్గొనాలి. 5 షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత రక్షణ కోసం ఉన్న పేసా చట్టం 1996 ప్రకారం ప్రతి ఆదివాసీ గూడెంలో పేసా గ్రామ సభలు నిర్వహించి ఆదివాసీలు అందరూ ఏకపక్షంగా తీర్మాణం చేసి తీర్మాన కాపీ లను రాష్ట్ర ప్రభుత్వనికి ఇవ్వాలని అన్నారు.ఈ నెల 25 న మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ఆదివాసీ ప్రజా సంఘల నాయకుల సమావేశం (జాతీయ,రాష్ట్ర,జిల్లా,మండల) గుంజేడు గ్రామంలో శ్రీ గుంజేడు ముసలమ్మ దేవస్థానం నందు నిర్వహించడం జరుగుతుందని అదే రోజున ఆదివాసీల ప్రజా పోరాట కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు సువర్ణపాక వెంకటరత్నం, కుంజ నర్సింగరావు, కల్తీ నరేష్, పూనేం సందీప్, మల్లెల సారయ్య, ఆగబోయిన ప్రశాంత్, వజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల ఆరోగ్య భద్రతకై మెగా హెల్త్ క్యాంపు



ఆత్మకూరు సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): పోషణ మాసం లో భాగంగా "స్వాతి నారి స్వశక్తి పరివార్ అభియాన్" ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి మాట్లాడుతూ, "ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం, ప్రతి అంగన్వాడి ప్రధాన లక్ష్యంగా ఉండాలి" అన్నారు. ఈ సందర్భంగా పి హెచ్ సి పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రాంతీయ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి, హెల్త్ సూపర్వైజర్ డాక్టర్ రాజ్యలక్ష్మి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. క్యాంపులో గైనకాలజిస్ట్ డాక్టర్ అక్షర బిందు, ఈఎన్టి నిపుణుడు డాక్టర్ శ్రావణ్, పీడియాట్రిక్ ,డాక్టర్ పుష్ప పిడిఎంఓ తదితరులు వైద్య సేవలు అందించారు. పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, సూపర్వైజర్ ఉమాదేవి, టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



నెల్లికుదురుసెప్టెంబర్23మేజర్ న్యూస్ (సూర్య) గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకుఎగువ ప్రాంతాల నుండి వస్తున్నవరద రోజురోజుకు ఎక్కువై నెల్లికుదురు మహబూబాబాద్ రహదారిలోమండలంలోనిఆలేరు వావిలాల గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు పై నుండి వరద ప్రవాహం పెరగడంతో మంగళవారం మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళినాయక్ పరిశీలించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ వరద ప్రవాహంఎక్కువ అవుతున్న కొద్దీ రహదారిపై ప్రయాణాలు తగ్గించుకోవాలని,చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని,ప్రజలు అప్రమత్తంగా రోడ్డు దాటాలని సూచించారు.వారి వెంటఆలేరు గ్రామస్తులు తండావాసులు తదితరులు ఉన్నారు.

## బొట్ల శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిద్దాం

### - సీఐటీయు ఆధ్వర్యంలో బొట్ల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి



దేవరుప్పుల సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా కేంద్రానికి చెందిన కార్మిక ఉద్యమ నేత బొట్ల శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిద్దామని సిఐటియు మండల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం బొట్ల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రామ పంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వెంకట్ రెడ్డి మండల నాయకులు ఐలయ్య ఉప్పలయ్య అశోక్ ఎల్లయ్య రమణ రేణుక లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం

# కోరకు ఆది కర్మయోగి అభియాన్

### ఏటిడిఓ భాస్కర్



కొత్తగూడ సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) గిరిజన ప్రాంతాల్లో సమర్థవంతమైన పాలన అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చింది. ఆది కర్మయోగి అభియాన్ రెండు రోజుల మండల స్థాయి విఏంటి లకు అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమం ఆది కర్మయోగి అభయాన్ రూపొందించిందని ఇందులో గ్రామస్థాయిలో పనిచేసే వివిధ శాఖలు సమిష్టిగా ముందుకు వెళ్లి ఆదివాసీ గుడాలు, గిరిజన గ్రామాలు అభివృద్ధికి కిందిస్థాయి నుంచి పాటుపడేలా కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. మండలంలో కొత్తగూడ, కొత్తపల్లి, జంగవానిగూడెం, సాధిరెడ్డిపల్లి, ముస్మి, గోవిందపురం, బత్తులపల్లి, గోపాలపురం, కార్లాయి, తాటివారి వేంపల్లి, ఈశ్వర్ గూడెం గ్రామాలు ఈ కార్యక్రమం కింద ఎంపిక కావడం జరిగిందని ఆ గ్రామస్థాయి వివిధ శాఖల ఉద్యోగులకు నేడు మండల స్థాయిలో తహశీల్దార్ రాజు, డిప్యూటీ అటవీ శాఖ అధికారి చైతన్య, ఎంఈఓ గుమ్మడి లక్ష్మి నారాయణ, ఏపీఎం రవీందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రామాల నుంచి విద్య, వైద్యం, ఆరోగ్యం, మంచినీరు, వెలుగు, ఐసిడిఎస్, తదితరశాఖల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నల్ల మల్లయ్య పోరాటం

# కార్మిక లోకానికి ఆదర్శం



### - సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

దేవరుప్పుల సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి కామ్రేడ్ నల్ల మల్లయ్య సంతాప సభ మంగళవారం రాత్రి నీర్మాలలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. సంతాప సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ల మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. పోరాటాలు వద్రంగి పోరాటాలు నడిపించడంలో నల్ల మల్లయ్య పాత్ర కీలకమైందని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఆయన ఆశయాలను కార్మిక సోదరులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కొనసాగుతున్న దేశంలో ప్రజలకు అందాల్సిన హామీలు పథకాలు అందడం లేదన్నారు. మోడీ అధికారంలోకి రావడం కన్న ముందు రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను వ్యవసాయ రంగాన్ని పక్కకు పెట్టిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది రాష్ట్రంలో నేడు యూరియా అందక రైతులు ఎరువుల షాపుల ముందు బారులు తీరి పడిగాపులు కాస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది దేశంలో రాష్ట్రంలో ప్రజలకు సరైన విద్యా వైద్యం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి మండల నాయకులు పయ్యావుల బిక్షపతి మాజీ ఉప సర్పంచ్ కాసర్ల మాధవరెడ్డి కాసర్ల యాదవ రెడ్డి నల్ల మల్లయ్య కుమారులు వారి సతీమణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మెసెంజర్ల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ హామీ



కేసముద్రం,సెప్టెంబర్ 23: తెలంగాణ రాష్ట్రం లోని వివిధ జిల్లాల్లోని మండల విద్యా వనరుల కేంద్రం(ఎమ్మార్సీ) లలో పనిచేస్తున్న మెసెంజర్ల కు జీవో ఎంఎస్ నెం.60 ప్రకారం వేతనాలు ఇప్పించుటకు కృషిచేస్తానని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తమకు హామీ ఇచ్చినట్లు మెసెంజర్ల సంఘము రాష్ట్ర భాద్యులు బానోతు భిక్షపతి తెలిపారు.ఈ మేరకు మంగళవారం హన్మకొండలోని పీఆర్టీయు భవన్ లో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు బిక్షపతి తెలిపారు. జీవో నెం. 60 లో పేర్కొన్న విదంగా కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగా మెసెంజర్ల కు సైతం వేతనాలు చెల్లించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని అన్నారు.గత నాలుగు సంవత్సరాలు గా తమకు వేతనాలు పూర్తి స్థాయిలో అందలేదని ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డికి తెలియ జేయగా హైదరాబాద్ లో ఉన్నతాధికారులతో మాట్లాడి,వెంటనే ఉత్తర్వులు అందేలా చూస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని మెసెంజర్ల సంఘం రాష్ట్ర భాద్యులు, ఎంఆర్సీ మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బిక్షపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధరావత్ శ్రీనివాసరావు తో పలువురు మెసెంజర్లు కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు బిక్షపతి తెలిపారు.

# బానోత్ లక్ష్మణ్ నాయక్ ను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



గూడూరు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్( సూర్య): బాణాత్ లక్ష్మణ్ నాయక్ టి డబ్ల్యూ జేఏ జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోడ లక్ష్మణ్ నాయక్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ . గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య.జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. జిల్లా సహాయ కార్యదర్శి వీరస్వామి. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస మల్ల రాములు. డాక్టర్ ఓర్సు రాజేందర్. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లేపు నాగరాజు. మండల కాంగ్రెస్ యూత్ నాయకులు షాజహాన్. మండల నాయకులు తంగళ్ళపల్లి కృష్ణ. కుంచపు సాంబయ్య. డ్రైవర్ సాంబయ్య. ఓట్ల రాజు. బెజ్జం మధుకర్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బిఆర్ఎస్ నాయకుడు మృతి



దంతాలపల్లి,సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు,విశ్రాంత ఉద్యోగి నందారపు రామచంద్రయ్య (82) గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ప్రభుత్వ వ్యాయామ ఉద్యోగిగా,టిడిపి పార్టీలో క్రియాశీల నాయకుడిగా, బిఆర్ఎస్ పార్టీ స్థాపన నుంచి ఉద్యమంలో పాల్గొంటూ నెల్లికుదురు మండలంలో కీలకపాత్ర పోషించారు.రామచంద్రయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అమరజీవి చిన్న శ్రీనివాస్ ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం

జనగామ టౌన్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య ఈరోజు జనగామ పట్టణ మాదిగ సంఘం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సిఐటి నాయకులు కార్మిక సంఘం నేత కామ్రేడ్ బొట్ల చిన్న శ్రీనివాస్ మొదటి వర్ధంతి సందర్భంగా జనగామ ధర్మకంచలోని అంబేద్కర్ భవనం ప్రాంగణంలో మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ పట్టణ మాదిగ కుల సంఘం అధ్యక్షులు ఉడుగుల కిష్టయ్య సభ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ రాజమౌళి డాక్టర్ సుగుణకర్ రాజు డాక్టర్ గొల్లపల్లి కృష్ణ మరియు చిన్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వారి సతీమణి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొట్ల సుగుణ వారి కుమారులు డాక్టర్ సంతోష్ వాళ్ళ కూతురు సంధ్యలు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పలుగురు వక్తులు మాట్లాడుతూ క్రీ.శే బొట్లచిన్న శ్రీనివాస్ సిపిఎం పార్టీ నాయకుడు అనే కాకుండా ధర్మకంచ జనగామ జిల్లా స్థాయిలో కార్మికుల న్యాయమైన హక్కుల కోసం పేదల పక్షపాతిగా నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించి ధర్మకంచలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలకు మరియు వారు చేసిన కృషి



అభినందనీయమని వారి ఆశయ సాధన కోసం మాదిగ కుల సంఘంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు అన్ని రంగాల్లో ఉన్నటువంటి వ్యక్తులు రాజీలేని పోరాటం చేసి ఈ ప్రాంత అభివృద్ధికి భవిష్యత్తులో విద్య ఉపాధి ఉద్యోగ రంగాలలో కాకుండా వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగే విధంగా కృషి చేయాలని చిన్న శ్రీనివాస్ చేసినటువంటి కృషి ఈ ప్రాంత అభివృద్ధి హర్షించదగ్గదని ఏదైతే ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బోట్ల చిన్న శ్రీనివాస్ ఆశించారు ఆశించే స్థాయిలో నేటి యువత కూడా ఆ మార్గంలో నడిచి వారి ఆశయాసాధన కృషి చేయాలని సందర్భంగా ప్రధమ వర్ధంతిని ఏర్పాటుచేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మళ్లీ గారి రాజు మధు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మేడా శ్రీనివాస్ ఉడుగుల యాదగిరి మాదిగ సంఘ కమిటీ సభ్యులు గాదపక కృష్ణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు నిర్మాణ రాములు వీరాస్వామి ఉడుగుల ఎల్లేష్ తోకల శీను తిరుమల రాజుగారు మల్లిగారి చంద్రకళ రాజు బోట్ల వెంకటేష్ మరియు కార్మిక సంఘ నాయకులు వివిధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నివాళులు అర్పించినారు.

# శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో చండిక అమ్మవారు

## - పాలకుర్తి మండలంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు







పాలకుర్తి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, శాంతి నగర్ క్రాంతి యూత్, గుడివాడ విగ్నేశ్వర కమిటీ, మహంకాళి యూత్, గౌడ కాలనీ, యువ చైతన్య యూత్, బొమ్మెర, విస్నూర్ యూత్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, దేవగిరి శ్యాం కుమార్, చారగొండ్ల శివ,బొద్దున సందీప్, వీరమనేని వెంకటేశ్వరరావు, చిట్యాల హరికృష్ణ, పరాంకుశం రోషన్, భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లోకి పలువురి చేరిక

## - గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి





పెద్దవంగర సెప్టెంబర్ 23 (సూర్య న్యూస్) పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రతినిధులు పెంతల వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, నానబాల మల్లయ్య, సోమయ్య, ఎండి చాంద్ పాషా,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్మారం సాంబరాజు, ఓరుగంటి సోమయ్య, పాశం మైసయ్య, గద్దల యాకయ్య, గద్దల కొమురయ్య, కుల సంఘాల నాయకులు గద్దల వెంకటయ్య, అంజయ్య, దుంపల రాము, కొమురయ్య, ఓరుగంటి వీరయ్య, పెద్ది యాకయ్య, ముత్తయ్య,యాకయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గులాబీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి



లింగాలఘనపురం సెప్టెంబర్ 23 ( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాల గణపురం మండల కేంద్రం కళ్లెం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సహాయ ఇంజనీర్ వారి కార్యాలయం సబ్ ఇంజనీర్ బి ఝాన్సీ కి కాలనీవాసులు ఒక్కొక్కరు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. కాలనీవాసులు ఐదు సంవత్సరాల నుండి నిరుపేదలు గతంలో కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిపోయిన వారికి గత్యంతనం లేక డబుల్ బెడ్ రూమ్ లో ఐదు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు.అట్టి డబుల్ బెడ్ రూమ్లలో సంవత్సరం పాటు విద్యుత్ సౌకర్యం ఉంది. ఆ తర్వాత కాంట్రాక్టర్ వాడిన బిల్లును విద్యుత్ అధికారులు చెల్లించుకొని కరెంటు తీసివేయడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి విద్యుత్ సౌకర్యం లేక చిమ్మ చీకట్లో నివసిస్తున్నారు.నిత్యం పాములు తేళ్లతో విషపురుగులతో సావాసం చేసినట్టుగా ఉంది పిల్లలు చదువులకు ఇబ్బందిగా ఆటంకం కలుగుతుంది. పై అధికారుల దృష్టికి తీసుకుపోయి కరెంటు సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం,మబ్బు ఉప్పలయ్య,రాపోలు సమ్మయ్య, అత్యా సుల్తానా, కానుగంటి విజయ,తిప్పారపు లావణ్య,తాటిపాముల రాఘవేంద్ర,మబ్బు క్రాంతి, తిపారపు ఉమేష్, సిరిగిరి ఐలయ్య,మేడ శోభ,మబ్బు లీల,మబ్బు సుజాత,మేరీ రేఖ, తిప్పారపు శ్రీను,మబ్బు కరుణాకర్,ఏలబోయిన మల్లేష్, పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



పాలకుర్తి సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి రహదారులు,సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,భవన నిర్మాణాలు వంటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని,నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని,ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని,పనులలో జాప్యం,నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని,అలాగే అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,ప్రతి అధికారిని గ్రామస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రజల అభిప్రాయాలు సేకరించాలని,పారదర్శకతతో పనులు చేయడం ద్వారానే విశ్వాసం నిలుస్తుందని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్ రావు,డిఇ రామలింగ చారి,స్పెషల్ ఏఈ శ్రీనివాస్,ఏఈ రాహుల్,ఏఈ మహేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి,దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,నల్ల శ్రీరామ్,పంచాయతీరాజ్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

- రోడ్డు ఉన్న బస్సు లేదు
- వారం రోజులుగా రద్దు చేసిన ఆర్టీసీ అధికారులు
- ప్రజలకు తప్పని తిప్పలు
- గ్రామస్తులు డిపో మేనేజర్ వద్దకు వెళ్లి వెంటనే బస్సు ప్రారంభించాలని వినతి



బచ్చన్నపేట సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ) కొద్దిరోజులుగా జనగామ డిపోకు చెందిన బస్సు జనగామ నుండి బయలుదేరి వడ్లకొండ వయా కేసిరెడ్డిపల్లి మీదుగా పికెట్ వెళ్లే బస్సును రద్దు చేయడం జరిగింది. బస్సు రద్దు చేయడంతో పల్లెలో నుండి సికింద్రాబాద్ వరకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యారు.బస్సు రద్దు చేయడంతో కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు అందరు కలిసి జనగామ డిపో మేనేజర్ స్వాతిని కలిసి తమ గ్రామం నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.మేనేజర్ వెంటనే స్పందించి ఈరోజే బస్సును ప్రారంభిస్తామని తెలిపారు.డిఎం కి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి,కాపర్తి హరిప్రసాద్, శ్రీనివాస్, నల్లగొప్పుల బాలరాజ్, బైరగోని రవి, తిరుపతి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలు

- మండల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్

కమలాపూర్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :- కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేద ప్రజల కోసం ఉచితంగా వైద్య ఆరోగ్య క్యాంపు లు నిర్వహించాలనే సంకల్పంతో స్వస్థనారి-స్వశక్త పరివార్ అభియాన్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ఆరోగ్య శిబిరాలు ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు స్పెషలిస్ట్ వైద్యుల చే ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. 24 వ తేదిన గైనకాలజిస్ట్ డాక్టర్ అక్షర,25 వ తేదీన జనరల్ మెడిసిన్ డాక్టర్ ఆఫ్రిన్, పీడియాట్రిక్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి క్యాంప్ లో పాల్గొంటారని తెలిపారు. 27 వ తేదీన మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 2 వ తేదీ వరకు ఈ క్యాంప్ ఉంటుందని మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# మోపా హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శిగా సూర్య ప్రకాష్ ముదిరాజ్



శాయంపేట, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ ( మోపా) జిల్లా సంయుక్త కార్యదర్శిగా శాయంపేట మండలంలోని గట్ల కానిపర్తి గ్రామానికి చెందిన పల్లెబోయిన సూర్య ప్రకాష్ ముదిరాజును నియమించినట్లు మోపా రాష్ట్ర కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా సూర్య ప్రకాష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి ఐక్యత కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ కుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడాలని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సూర్య ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ మోపా సంఘం చేసే కార్యక్రమాలు బాగున్నాయని, వారు చేసే స్వచ్ఛంద కార్యక్రమాలకు ఆకర్షితుడనై భూపాల సభ్యత్వం తీసుకున్నానని తెలిపాడు. తనకు జిల్లా సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పించిన మోపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోప రాష్ట్ర గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పల్లెబోయిన కోటేశ్వరరావు ముదిరాజ్, ఆళ్ల నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# చింతలకుంటలో వ్యక్తి గల్లంతు



పెద్దవంగర, సెప్టెంబర్ 23, (సూర్య న్యూస్) ఒక వ్యక్తి నీటి కుంటలో గల్లంతైన సంఘటన పెద్దవంగర మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన కమ్మగాని అశోక్ (35) గంట్లకుంట గ్రామంలోని చింతలకుంటలో ఉన్న కరెంటు స్తంభానికి డిష్ వైరు తెగిపోగా మరమ్మత్తు కోసం ముగ్గురు కుంటలోకి వెళ్లగా కమ్మగాని అశోక్ ప్రమాదవశాత్తు నీటిలోనే గల్లంతయినట్టు మిగతా ఇద్దరూ సమాచారం ఇచ్చారని, దయచేసి నా భర్త ఆచూకీని తెలపగలరని భార్య కనకతార పోలీసులకు ఇచ్చిన దరఖాస్తులో తెలిపారు.ఎస్డిఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టిన కూడా ఆచూకీ దొరకలేదని, వర్షం మరియు రాత్రి కావడంతో గాలింపు చర్యలు నిలిపివేశామని, మరల ఉదయం గాలింపు చర్యలు చేపడతామని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలు ఈ కేవైసీ చేయించుకోవాలి

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంకుడు గుంత నిర్మించుకోవాలి
- స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి 12000 ఇవ్వడం జరుగుతుంది
- అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి





కమలాపూర్ సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులు, ప్లాంటేషన్ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా ఈ కేవైసీ నీ ఉపాధి హామీ కూలీలు పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి ఉపాధి హామీ పథకం కింద పెట్టినటువంటి అన్ని రకాల ప్లాంటేషన్స్ లలో నూటికి నూరు శాతం మొక్కలు బతికి ఉండే లా చూసుకోవాలని, ప్రతి ప్లాంటేషన్ కు కాపాలదరుడిని నియమించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి 12,000 ఇవ్వడం జరుగుతుందని,ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత నిర్మాణం చేసుకుంటే దాని ద్వారా 6544 లబ్ధి పొందుతారని ఇట్టి విషయాన్ని లబ్ధిదారులు గ్రహించాలన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సంబంధిత శాఖ అధికారులను కలిసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఇందిరమ్మ గృహ లబ్ధిదారునికి ఉపాధి హామీ పథకంలో 90 రోజులు హాజరు వేసి 27,630 రూపాయలు వచ్చే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని,పని విధానం పై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డిటిసి శ్రీధర్, ఏపీవో రమేష్, ఈసీ, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.